# మనసా తుళ్ళిపడకే!



ఆరోజు ఎప్పటి లాగానే సూర్యోదయమయింది. నాకు మాత్రం ఎప్పటిలాగా కానేకాదు. ఉదయం విచ్చుకుంటున్నప్పుడే కొత్తగా అనిపించింది!

చల్లటిగాలి కోసం బయట పడుకునే అలవాటు. ఉదయం పక్షుల కిలకిలారావంలో తేడా లేదు. ఎప్పటి లాగానే పాలపాకెట్లు విసురుగా ఎప్పుడూ యిచ్చే కుర్రాడు యిచ్చి పోయాడు. అరవై పాకెట్లు అర్థగంటలో సప్లయి చేసే పార్ట్‌టైం ఉద్యోగం అతనిది. న్యూస్ పేపరూ ఎప్పటి లాగానే గిరాటేసి వెళ్ళిపోయాడు పేపర్ల కుర్రాడు. అందులో తేడా లేదు.

కానీ నాకు తెలుసు – ఆ రోజు నుంచీ నా జీవితంలో పెద్ద తేడా వుంటుందని!

ఎంత త్వరగా వచ్చేసింది – మరిచి పోదామనుకున్న రోజుకు మరుపు అనేది లేదుగా! టంచన్‌గా రానే వచ్చింది!

ఆ సమయానికి నా బెడ్ దగ్గరకు కాఫీ వచ్చేది! అందులో మార్పు వుండడానికి వీలు లేదు! ఇంట్లో అందరికీ తెలుసు నా కాఫీ త్రాగే అలవాటులో మార్పు వుండదనీ – టయిములోనూ తేడా వుండదనీ! కానీ ఆశ్చర్యంగా వుంది – కాఫీ యింతవరకు రానేలేదు – నిర్లక్ష్యం ఆక్షణం నుంచే మొదలా?

ఆ రోజు నా జీవితంలో రాబోతున్న మార్పుకు – కాఫీ లేటవడమనేది సంకేతమా?

ఏదీ – ఎప్పుడూ నవ్వుతూ కాఫీ కప్పుతో పలకరించే తన ప్రాణం – తన శ్రీమతి అహల్య – ఏదీ! ఎన్నడూ లేని బద్ధకంతో ఎలా యింకా పడుకునే వుండగలిగింది?

ఆమెకు గూడా తనంటే నిర్లక్ష్యం ఆ క్షణం నుంచీ ప్రారంభం కానున్నదా?

రావులపాటి సీతారామారావు

అన్నేళ్ళు పంచుకున్న జీవితంలో యీ రోజు అంత మార్పు తేబోతుందా?

ఎక్కువగా ఆలోచించడానికి మనసొప్ప లేదు. మనసుకు బాధ కలిగించే విషయాలు – మనసులోనే పెట్టుకోవడం నాకు చిన్నప్పటి నుంచీ అలవాటు – అందరి ముందు హృదయం విప్పి అల్లరి పడడం నా పద్ధతి కానే కాదు.

కోడలు శాంతి హడావిడిగా యింట్లోంచి వచ్చింది. ఉదయమే ఎక్కడికో అంత ఆదుర్దాగా తయారయి పోతున్నది – చేతిలో ఫ్లాస్కుతో సహా!

నోరు తెరిచి 'శాంతీ – నాకు కాఫీ యింకా యివ్వలేదమ్మా! త్వరగా తయారయి యీ ఒక్కరోజూ పోక తప్పదు కదమ్మా' అని ఎంతో శాంతంగా అన్నాను. ఆ రోజు ఒక నిర్ణయం తీసుకున్నాను – ఎట్టి పరిస్థితిలోనూ కోపం తెచ్చుకో కూడదు.

'అలాగా మామగారూ – అర్జెంటుగా బయటికి వెళ్తున్నాను. ఇంట్లో ఎవరినడిగినా యిస్తారు లెండి' చకచకా పోతూనే చెప్పేసింది.

నా కోడలు శాంతి – నేనంటే ప్రాణం పెట్టే అమ్మాయి – నా నోట్లోంచి మాట రాకముందే అన్నీ అణుకువగా చేసేపిల్ల!

ఒక్క రోజులో ఎంత మార్పు? నమ్మలేకుండా వున్నాను. ఎంతో మంది చెప్పారు – అట్లాంటి మార్పే ఈ రోజు నుంచీ వుంటుందని! నాకప్పుడది అనూహ్యంగా వుండేది! కానీ యిప్పుడు చూస్తూనేవున్నాను – యింత త్వరగా అనుభవంలోకి వస్తుందనే నేను ఊహించలేదు!

కాఫీ కోసం అరులు చాచడంలో అర్థం లేదు. ఏదైనా అమరక పోతే చీటికి మాటికి అడిగే తత్వం కానే కాదు నాది.

మౌనంగా మనసులో పెట్టుకోవడమే!

భారంగా ఇంట్లోకి నడిచాను. పెద్దవాడు రమణ గూడా త్వరగా తయారయి హడావిడి పడుతున్నాడు. కనీసం ఆ మాత్రం విజ్ఞత అయినా ప్రదర్శిస్తున్నారు – అందుకు సంతోషం! బారెడు పొద్దెక్కిందాకా నిద్రపోవడానికి అలవాటు పడ్డ వీళ్ళు కనీసం తెల్లవారుతూనే లేచారు. ఈ రోజు ప్రత్యేకత కనీసం గుర్తున్నందుకైనా తను కృతజ్ఞుడిగా వుండాలి.

నా బాత్ రూం టయింకు ఎవరూ అడ్డు రారు – అందుకే టవల్ తీసుకుని ఎప్పటి లాగానే పోబోతున్నాను. 'నాన్నా – కాసేపు




తేటతెనుగు అనుపల్లవి

## నా నువ్వు

నువ్వు శ్రావణమాసపు తొలకరివి
నువ్వు హేమంత చంద్ర కిరణానివి
నువ్వు వాసంత సమీరానివి
నువ్వు నా నుండి విరిసిన కుసుమానివి
అందుకేనేమో
నీ హాస మధురిమలో నా మనోమందారం స్నానిస్తుంది

–శైలజా రాంషా



ఓపిక పట్టండి – నేను ఒక్క క్షణంలోనే వచ్చేస్తాను – అర్జెంటు పని వుంది' భారతి – నా ముద్దుల కూతురు అంటూనే స్నానాల గదిలోకి దూరి టఫీల్న తలుపేసుకుంది!

ఎంత నిర్లక్ష్యం? నా ముందు మాట్లాడడానికి వణికే భారతేనా?

అతికష్టం మీద కళ్ళుమూసుకుని గోడకు చేరగిల పడ్డాను. ఇలాంటి పరిస్థితిలో అహల్య తోడు నాకుండదనే విషయమే ఎన్నడూ తట్టలేదు! ఎంత విచిత్రం? ఈ రోజు అహల్య – నా ముందుకు రావడానికే సంకోచపడుతున్నదా? అన్నన్ని అనుభవాలూ – అనుభూతులూ అరమరికలు లేకుండా పంచుకున్న అహల్యకు యీ రోజు తన మొహం చూడడానికే తీరిక లేదన్నమాట! మంచిది! ఈ లోకంలోకి వచ్చినప్పుడు తోడెవ్వరూ లేరు – ఈ రోజు నుంచీ తోడు వుండదనే ఎరుకతోటే ప్రయాణం సాగిస్తాను. ఈ రోజు వరకూ అందరికీ నా అవసరం వుండేది – ఈ రోజు నుంచీ వారి అవసరం నాకుంటుందని బహుశా అహల్యతో సహా అందరూ భ్రాంతిలో వున్నారేమో! వాళ్ళది కేవలం భ్రాంతి అని నిరూపిస్తాను.

స్నానం చేస్తున్నప్పుడు అనిపించింది – ఇంట్లో మనుషులు విచిత్రంగా ప్రవర్తిస్తున్నారని. తప్పదు – ఎన్ని చిత్ర విచిత్రాలకు అలవాటుపడాలో!

అయినా తనదే పొరపాటు – 'నా' అన్న భావన లేకుండా యీ సంసారాన్ని యిన్నాళ్ళు యీదుకొని రావడమే తనుచేసిన తప్పు! శిక్ష అనుభవించాలి!

స్నానం కాగానే పూజ కార్యక్రమం ఆలస్యం అయింది. అహల్య అనూహ్యంగా అలిగిందిగా! అందుకే పూజసామగ్రి వెతుక్కుని తంతు ముగించే సరికి ఎన్నడూ జరగని ఆలస్యం అయింది. నాకు ఆలస్యం అంటే చిరాకు. నన్ను చూసే గడియారాలు దిద్దుకుంటామని ఆఫీసువాళ్ళు ఎన్నోసార్లు చెప్పారు! అలాంటిది యీ రోజు నుంచీ ఆలస్యానికి అలవాటు పడాలన్నమాట!

బట్టలువేసుకుని డైనింగ్ టేబుల్ దగ్గర చేరాను. ఏదో నాలుగు మెతుకులు నోట్లో వేసుకుని ఆఫీసుకు బయలుదేరాలిగా!

రమణ సందేహిస్తూ డైనింగ్ టేబుల్ దగ్గరకు రావడం గమనించాను.

ఎంతయినా పెద్దకొడుకు పెద్దకొడుకే! నాకు తెలుసు వాడికి చిన్నప్పటి నుంచీ కొన్ని పద్ధతులున్నాయి. నేనంటే ప్రాణం – ఈ రోజు – నా జీవిత గమనంలో ఎంత మార్పు తేబోతుందో వాడు ఊహించగలడు. అందుకే సింబాలిక్‌గా నాతో భోజనం చేయడానికి సిద్ధపడి వస్తున్నాడు.

ఆ ఒక్క స్పందన నాకు అంతులేని తృప్తి నిచ్చింది. ఉదయం నుంచీ నేను పోగొట్టుకున్నదేదో – రమణ కేవలం ఆ ఒక్క 'జెస్చర్'తోటి మర్చిపోయేటట్లు చేస్తున్నాడు.

అది చాలు! "రా నాన్నా! కల్సి భోంచేద్దాం" ఎంతో ఆప్యాయంగా పిలిచాను. పుత్ర వాత్సల్యం పట్ట శక్యం కానప్పుడు 'నాన్నా' అని సంబోధిస్తానని వాడికి తెలుసు. 'నాన్నా – యివ్వాళ..." చెప్పటానికి సందేహిస్తున్నాడు.

'ఇవ్వాళ...' రెట్టించాను.

'ఏదైనా హోటల్లో ఎంగిలి పడండి... ఉదయం నుంచీ...' ఏదో చెప్పబోయాడు.

చివాల్న లేచాను. ఆ మాట చాలు! విసుగు పరాకాష్టను చేరుకోక మునుపే – కోపం కట్టలు తెంచుకోకముందే ఇంట్లో

క్రాంతికార్ "హిప్నోథెరపి"

ప్రఖ్యాత హిప్నోథెరపిస్ట్ శ్రీ క్రాంతికార్ ఆధ్వర్యంలో సామాన్యుల నుండి సైంటిస్టుల వరకు స్కూలు టీచర్ల నుండి రీడర్లు, ప్రొఫెసర్ల వరకు, వైద్య విద్యార్థుల నుండి మెడికల్ స్పెషలిస్టుల వరకు, సామాన్య ఉద్యోగి నుండి ఉన్నత అధికార్ల వరకు, సామాన్య కార్యకర్త నుండి పొలిటికల్ లీడర్ల వరకు, సామాన్య కార్మికుని నుండి పారిశ్రామిక వేత్తల వరకు వేలాది మంది తమ సమస్యల నుండి బయట పడ్డారు.

మానసిక సమస్యలు

వత్తి, న్యూరోటిక్ మెంటల్ డిప్రెషన్, ఆందోళన, భయం, టెన్షన్, మానసిక వత్తిడి, గుండెదడ, చచ్చిపోవాలనిపించడం, వచ్చిన ఆలోచనే పదే -పదే రావడం, చేసిన పనే పదే- పదే చేయడం (OCN), నిద్రలేమి, మతిమరుపు, ఇన్‌ఫీరియారిటీ కాంప్లెక్స్, ఎడ తెరిపిలేని తీవ్ర ఆలోచనలు వగైరా........... వగైరా.

మనోలైంగిక రుగ్మతలు

శీఘ్రస్కలనం, రతిలో ఆసక్తి లేక పోవడం, ఎరక్షన్ ప్రోబ్లమ్, స్త్రీలలో జడత్వం, ఎటువంటి హానిలేని హస్తప్రయోగం వలన నీరసించి పోయినట్లు ఫీల్వడం వగైరా ......!

ఇతర సమస్యలు

మైగ్రెయిన్, టెన్షన్, తలనొప్పులు, నరాల బలహీనత, సిగరెట్ తాగడం వాయిదాల మనస్తత్వం.

హిప్నాటిజం క్యాసెట్‌లు లభించును. 4 రోజుల సెల్ఫ్-హెల్ప్ హిప్నాటిజం శిక్షణ బ్యాచ్‌లు ప్రతి సోమ, గురు వారాలలో ప్రారంభమవుతాయి, Speak power Behavior Modification, Self-Developmentలపై కూడా కోర్సులు నిర్వహిస్తున్నాం. ఇతర వివరాలకు 2 రూ॥ల స్టాంపులు పంపండి.

Note:- మీరు వచ్చేటపుడు మీ డాక్టర్‌తో ఓ మారు చెప్పిరండి. ఇతర ప్రాంతాల వారికి వసతి కలదు.

హిప్నోహెల్త్ క్లబ్

H.O:
లయన్స్ క్లబ్ వద్ద, రామారావు పేట
కాకినాడ - 533 004. ఫోన్: 71819
B.O
Dr. No: 9-41-26B, మద్దెలపాలెం
బస్‌స్టాండ్ వద్ద, ఆంధ్రాబ్యాంక్ ప్రక్కన,
పిఠాపురం కాలనీ, విశాఖపట్నం - 530 003

# చెరసాల

అనివార్య కారణాల వలన ఈ సంచికలో 'చెరసాల' సీరియల్ ప్రచురించడం లేదు. పాఠకులు గమనించమనవి.

— ఎడిటర్

నుంచి నిష్క్రమించడమే నేను అర్జెంటుగా చేయాల్సిన పని!

భారంగా ఆఫీసులో అడుగుపెట్టాను. ఆ ఆఫీసుతో నా అనుబంధం యీనాటిది కాదు! కరక్టే - అందుకనే - ఇంటి వాళ్ళు చూపించిన నిరాసక్తత కనపడలేదు - ఆ గోడల్లోనూ - అక్కడ పని చేసే మనుషుల్లోనూ!

నిన్ననే నేను చేయాల్సిన ఆఫీసు పనంతా పూర్తిచేశాను. ఇవ్వాళ ఏదో రావల్సిన రోజు కాబట్టి రాక తప్పలేదు.

నా కుర్చీలో కూర్చున్నాను. ఆ కుర్చీ అంత విలువయినదని యిప్పుడే తెలుస్తున్నది. ఎన్నాళ్ళు నన్ను భరించింది యీ కుర్చీ! ఇన్నాళ్ళూ ఎంత నిరాసక్తత చూపాను? కాసేపు తీరిక దొరికితే యీ కుర్చీ వదిలి బయటకి పోవడంలో ఎంత ఆనందం వుండేది?

సెలవు అంటే చాలు ప్రాణం లేచొచ్చేది -

బుద్ధి తెలిసిన తరువాత స్కూలూ - ఆఫీసూ రెంటిలోనూ నేను చిత్రమైన సామీప్యతను చూడగలిగాను!

బుద్ధి పూర్వకంగా స్కూలుకూ ఆఫీసుకూ పోవటంలో ఉత్సాహం చూపే వాళ్ళు తక్కువని నా అభిప్రాయం!

కూర్చొని తీరిగ్గా కాలక్షేపం చేయొచ్చు అనుకున్నాను. కానీ ఎప్పటిలాగానే కాగితాలు వొస్తున్నాయి. అటెండర్ అలవోకగా ఫైళ్ళు తెచ్చి టేబుల్ మీద గుమ్మరించి వెళుతూనే వున్నాడు! వాణ్ణి పిలిచి చివాట్లు వేయాలనిపించింది - 'ఓరి వెధవా! అన్ని రోజుల్లాంటిది కాదురా - యీ రోజు - కొంచెం జోరుకట్టి పెట్టు' అని.

వెధవబుద్ధి! ఫైళ్ళను చూడగానే చేతులు చకచకా పని చేస్తూనే వున్నాయి. యాంత్రికంగా పెన్ను 'నోట్ ఫైల్' రాస్తూనే వుంది. అయినా ఒక మూల నన్నూ - యీ రోజును - ఆఫీసువాళ్ళు కూడా నిర్లక్ష్యం చేస్తున్నారా అనే అనుమానం మనసులో పీకుతూనే వుంది.

మంచి పనిలో వున్నప్పుడు టైపిస్టు లక్ష్మి నా సీటు దగ్గరకు వచ్చిన సంగతి గమనించనే లేదు -

నెమ్మదిగా దగ్గి తన ఉనికిని తెలియజేసింది. అప్పుడు తలెత్తి చూశాను. 'ఏమమ్మా' అన్నాను.

లక్ష్మి కళ్ళలో నీళ్ళు మెరుస్తున్నాయి. ఆ మెరవటం నా కెందుకో అమిత సంతృప్తిని కలిగించింది. ఎన్నిసార్లు నేను ఆమె చేసిన టైపులో తప్పులు ఎత్తి చూపి చివాట్లు వేయలేదు?! అప్పుడు గూడా ఆమె కళ్ళల్లో నీళ్ళు తిరిగినట్లుగానే గుర్తు! కానీ యివ్వాల్టి ఆ కంటి నీటి మెరుపు వేరు! ఆ మెరుపు వెనకాల నా విలువ దాగి వుందనిపించింది!

'సార్ - నా జ్ఞాపకంగా యిది వుంచండి' - అని చేతిలో ఒక పెన్నును పెట్టింది. పెన్ను కూడా మిలమిలా మెరిసి పోతున్నది. ఆ ఖరీదైన పెన్ను తీసుకోగానే నాలో గూడా ఏడుపు సుడులు తిరిగినట్లనిపించింది. నేనెప్పుడూ నా భావాలను బయటికి వెళ్ళపెట్టను. ఆ ప్రత్యేకతే కాపాడుకుంటూ వస్తున్నవాణ్ణి!

లక్ష్మితో చాలా చెప్పాలని వుంది! కూతురిలా దగ్గరకు తీసుకొని ఆమె నా పట్ల చూపిన ఆప్యాయతకు తనివి తీరా ఎన్నో భావాలు ఎరుక చేయాలని వుంది!

కానీ చేయలేకపోయాను పొడిగా 'థాంక్స్' అని మాత్రం అనగల్గాను! అంత కంటే చనువు ఆ రోజుగూడా చూపించలేకపోవటం నిజంగా నా దౌర్బల్యం!

అందుకే లక్ష్మి నిరాశ చెందినట్లనిపించింది నాకు. పెన్ను యిస్తున్నప్పుడు కనపర్చిన ఉద్వేగం - నేను థాంక్స్ చెపుతున్నప్పుడు కనపడలేదు.

లంచ్ టైం లోపల ఆఫీసర్ ఎప్పటి మాదిరే రెండు మూడుసార్లు పిలిచాడు. ఆ ఫైల్ ఏదీ - యీ ఫైల్ ఏదీ? అని అడిగి తప్పులు పట్టటానికి ప్రయత్నిస్తూనే వున్నాడు.

ఏం మనుషులువీళ్ళు - ఈ రోజన్నా - కనీసం భిన్నంగా ప్రవర్తించి వుండాల్సింది!

నేనసలే ఆకలికి ఆగలేను. ఉదయం భోజనం అలా అయింది! కనీసం లంచ్ అప్పుడన్నా ఆదరణ లభ్యమవుతుందనే ఆశ మనసులో పీకుతున్నది.

లంచ్ సమయంలో టీ త్రాగి క్లుప్తంగా వుండడం నా అలవాటు! ఈ రోజు ఆ అలవాటుకు భిన్నంగా జరగాలనే నా కాంక్ష!

అలాగే అనుకోకుండా జరిగింది.

నేనంటే ఏ మాత్రం గిట్టని నరసింహం – ఎంతో ఆప్యాయంగా ఆ సమయంలో నా దగ్గరకు వచ్చాడు. 'ఇవ్వాళ మాత్రం మీ కోసం స్పెషల్‌గా ఇంట్లోంచి టిఫిన్ తెచ్చాను. మీరు తినకతప్పదు'– అని క్యారియర్ నా ముందు పరిచాడు. నేను బాగా యిష్టపడే పాయసం – పకోడీలు వున్నాయి గిన్నెల్లో!

అతగాడికి ఎంత జ్ఞాపకం? – నేను ఏది యిష్టపడతానో అదే ప్రత్యేకంగా చేయించి తీసుకొని రావటం నాకు కళ్ళలో నీళ్ళను తెప్పించింది!

ఆ రోజును అంత ప్రత్యేకంగా నేనంటే పడని నరసింహం గుర్తు పెట్టుకోగల్గాడు.

నా ఇంటివాళ్ళ దగ్గర లభ్యంకాని ఆదరణ నరసింహం దగ్గర్నుంచి నేనూహించలేదు.

టిఫిన్ చేయకుండానే కడుపు నిండినట్లనిపించింది. 'రావుగారూ – మిమ్మల్ని ఎప్పుడైనా ఆఫీసు విషయాల్లో కష్టపెడితే క్షమించండి! నా తత్వం మీకు తెలుసుగా'

నరసింహం మాటలు నన్ను నిలువునా కుదిపేసాయి! లక్ష్మికి 'థాంక్స్' అయినా చెప్పగల్గాను. నరసింహానికి నోరు తెరిచి కృతజ్ఞతలు గూడా చెప్పలేకపోయాను. మాట రాక రెండు చేతులూ పట్టుకొని ఊపాను. అంతే!

స్పర్శ గూడా మాట్లాడగలదని అప్పటిదాకా నాకు తెలియదు.

మూడవుతున్నది కానీ – వుండాల్సిన సందడి లేకపోవటం విచిత్రంగానే వుంది! అంతా మామూలుగా – ఆ రోజు ప్రత్యేకతే లేనట్లుగా – ఏదో ఒకటి రెండు దృష్టాంతరాలు తప్ప అందరూ మర్చిపోయినట్లే వుంది! కొంపదీసి పూలదండ అర్హతకైనా నోచుకోలేదా?

నాకు అనుకోకుండా ఉడుకుమోత్తనం రాసాగింది. ఎన్నో సంవత్సరాలు చాకిరీ చేసిన ఈ ఆఫీసులో యింత చేదు అనుభవం రాసి వుందని అనుకోలేదు!

అలా ఎందుకు జరగబోతున్నదో అర్థం కావటం లేదు. అందరితో సాధ్యమైనంత వరకూ మంచిగానే వున్నాను. చాలా 'నాన్ కాంట్రవర్షియల్' అని కూడా పేరు!

అందుకే కాబోలు మామూలు మర్యాదలుగూడా పాటించటం లేదు. అయినా యింకేం అవసరం?!


అదృష్టవశాత్తు – మూడు గంటల నుంచీ ఫైళ్ళు రావటం లేదు – అదొక్కటే చివరి క్షణాల్లో తన పట్ల చూపిన మర్యాద – అదే పదివేలు!

## తేటతెనుగు అనుపల్లవి



### ప్రతిబింబమే

అధర మధురిమే చాలు అమృతమెందుకు
నిట్టూర్పులే చాలు మోహన రాగమెందుకు
ప్రతిబింబమే చాలు కనుల విందుకు
చిత్రమే చాలు కవితెందుకు!



– ఎం. రాజశ్రీ

పై ఆఫీసర్‌కు కనపడితే సరిపోతుంది. ఆ కాస్త మర్యాదా తను కూడా చూపించినట్లవుతుంది.

ఎన్నోసార్లు ఆఫీసర్ గదిలోకి అడుగు పెట్టాను. ప్రతీసారీ ఎందుకొచ్చిన వెధవ తద్దినం అనే భావంతోనే కాలు పెట్టేవాణ్ణి.

ఆసారి మాత్రం అలా అనిపించలేదు. – ఏదో కోల్పోతున్నాననే భావన నరనరాన్నీ ఆక్రమించుకుంది!

నేను ఎంతో వినయంగా ఆయన్ను చూశాను. నాకు తెలుసు ఆయన మాట వరసకైనా పోగొట్టుకుంటున్న విలువను గురించి ప్రస్తావిస్తాడు. ఆయన ఎంతో మంచివాడు – ఎన్నిసార్లు తను సాక్షిగా లేడు అలాంటి సందర్భాల్లో! ఎంత ఖేదం తోటి, ఫీలింగ్‌తోటి మాట్లాడేవాడు!

అదేమిటి ఆయన మామూలుగా వున్నాడు! అలాంటి సందర్భాల్లో పాటించాల్సిన కనీసపు ఔచిత్యం గూడా చూపించటం లేదు –

'సార్ – నేను...' అతికష్టం మీద మాటలు పెగిలాయి.

ప్రశ్నార్థకంగా చూశాడు. 'నేను ... యివ్వాళ...' ఆ రెండు మాటలు మళ్ళీ అనగల్గాను.

'ఓ ! సారీ – రావ్ – ఏదో హడావుడిలో అసలు విషయమే మర్చిపోయాను. నీలాంటి అనుభవస్తుడ్ని ఎలా వదులుకోగలం? అందుకే ఏడాది ఎక్స్‌టెన్షన్‌కు ఆర్డర్సు యివ్వాళే వచ్చాయి – కంగ్రాట్స్ – చెప్పటం మర్చిపోయాను'

ఒక్క నిమిషం అప్రతిభుడనయ్యాను! అది నేనూహించని మలుపు ! 'ఈ రోజు' కోసం మానసికంగా సంసిద్ధుడనయ్యాను కానీ – ఈ మలుపు కోసం కాదు!

ఏది ఏమైనప్పటికిని నా వాళ్ళ సంగతి నేను తెల్సుకోగల్గాను. మార్పును వాళ్ళు ఎలా స్వీకరిస్తారో కనీసం యీ విధంగానైనా నాకు తెల్సింది. అహల్య అయినా అలా మారకుండా వుండాల్సింది!

మళ్ళీ ఏడాది పాటు యథాప్రకారం అన్న నా పరిస్థితి వాళ్ళనూ యథా ప్రకారంగా మారుస్తుందని నాకు తెలుసు.!

అందుకే కుతూహలంగా ఇంట్లో అడుగు పెట్టాను. అందరూ ఉత్సాహంగా వున్నారు. బహుశా కబురుచేరి వుంటుంది! ఎంతలో ఎంత మార్పు!

శాంతి – పొద్దున్నే అగౌరవపర్చిన కోడలు – వినయం ఒలకబోస్తూ దగ్గరకు వచ్చింది – 'వచ్చారా మామగారూ – యిప్పటికి మా ప్రాణాలు తెరిపిన బడ్డాయి' అవును ఎందుకు తెరిపిన బడవూ? రమణ చూస్తూనే అన్నాడు –

'నాన్నా – తెల్లవారు ఝామున అమ్మకు సడెన్‌గా సుస్తీ చేసింది. నీవు మంచి నిద్రలో వున్నావు – అమ్మను హాస్పిటల్‌కు తీసుకెళ్ళేటప్పుడు! అమ్మే చెప్పింది – నీకు తన సంగతి చెప్పి ఈ రోజు మనసు పాడు చేయొద్దని – అందుకే పొద్దున అంత హడావుడి – ఏమనుకున్నావో ఏమో! అమ్మ కులాసా – ఇంటికి తీసుకొచ్చాం – ఆ గదిలో వుంది – నీ కోసం ఎన్ని సార్లు అడిగిందో? వెధవ ఉద్యోగం – పీడ వదిలింది – సుఖంగా వుండండి నాన్నా – విష్ యూ హేపీ రిటైర్డ్ లైఫ్'

నేను మాట్లాడలేని పరిస్థితి! నాకే గాదు అప్పటిదాకా మాట్లాడిన వెధవ మనసుకు గూడా మాట్లాడలేని పరిస్థితే!